# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 07
సంచిక : 7

**నేపథ్యం:**
**జోడించి చేతులు పాదములపై శిరమును వంచితిని**

మార్గశిర పౌర్ణమి
డిసెంబర్ 26, 2023

పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం

http://saimastersevatrust.org/Speeches/What_God_Wants_from_us.mp3

భగవంతుడు మన నుండి కోరేది మన మనస్సు, కాలము. దానికి ముఖ్య సాధనము ఆరతులు. ఆ అరతులు నిర్ణీత కాలమునకు చేస్తూ ఉంటే మనం కోరినవే గాక కోరనవి గూడా ఒనగూరుస్తారు అనే విషయాన్ని విపులంగా విశదీకరిస్తున్నారు.

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్      ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

జోడించి చేతులు పాదములపై శిరస్సు వంచితిని |
వెంకయ్యస్వామి నా మొర వినమని వేడుకొంటిని ||

## విషయ సూచిక



| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 4 |
| 2 | భక్తుల అనుభవాలు | 12 |
| 3 | సార్ సత్సంగం ( డైరీ విషయాలు) | 18 |
| 4 | శ్రీ సుబ్బరామయ్య సార్  లెటర్లు | 20 |
| 5 | సార్ సత్సంగం | 28 |
| 6 | మహాత్ముల వాక్యాలు | 30 |


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి





సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

## సంపాదకీయం

ఓం శ్రీ సాయిరాం

**"జోడించి చేతులు (ప్రభు) పాదములపై శిరస్సును వంచితిని"**

అన్నది ఉదయ హారతి మొదటి వాక్యం.

శ్రీ సార్ "రోజూ హారతిలో ఈ వాక్యాలన్నీ వల్లె వేస్తుంటాము. కానీ దాని అర్థం ఎప్పుడైనా మననం చేసి ఆచరించామా?" అని అడుగుతూ శ్రీ మాస్టారు "మందుల చీటీని ఎన్ని మార్లు వల్లె వేసినా రోగం తగ్గుతుందా?" అనే వాక్యంతో హెచ్చరిస్తారు. శ్రీ సార్ ఒక సత్సంగంలో "**ఆరతి శ్రద్ధగా రోజూ చేస్తూ అందులోని వాక్యాలను అర్థం తెలుసుకొని మననం చేస్తూ వానిని హృదయగతం చేసుకున్నా మన జీవితం సార్థకం కాగలదని, మరే శాస్త్రములు అవసరం లేదని**" కూడా చెబుతారు. మనం E-Magazines లో హారతులలోని కొన్ని వాక్యాలను తీసుకొని శ్రీ మాస్టారు, శ్రీ సార్ లు చెప్పిన భావాలని, వాటి ప్రకారం నడుచుకున్న ఆ మహనీయుల ఆచరణ గూర్చి చెప్పినవి స్మరించుకుందాము.

ఉదయ హారతి మొదటి చరణమే "చేతులు జోడించి ప్రభుపాదములపై శిరస్సును వంచితిని" అని. శ్రీ సాయి తమ గురువును అడవిలో కలిసినప్పుడు వారి నిర్హేతుక ప్రేమ, సాధారణత్వము గుర్తించి గురువుగా స్వీకరించిన తర్వాత వారి గురువు "నిన్ను గమ్యం చేరుస్తాను, అయితే నన్ను సంపూర్ణంగా విశ్వసించిన వారు మాత్రమే కృతార్థులు

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అవుతారు" అని చెబుతారు. దానికి సమాధానంగా వారిని విశ్వసిస్తున్నట్లు గుర్తుగా సాష్టాంగ నమస్కారం చేస్తారు బాబా. "చేతులు జోడించి ప్రభుపాదములపై శిరస్సును వంచుట" అంటే ఏమో శ్రీ సాయి ఆచరణలో చూడవచ్చు. వారి గురువు సాయిని తల-చేతులు నీటికి తగలని విధంగా బావిలో తలక్రిందులుగా వ్రేళ్ళాడేలా వదిలేసి, ఎప్పుడు వస్తారో కూడా చెప్పకుండా ఎక్కడికో వెళ్ళిపోతారు. ఐదు గంటల తర్వాత తిరిగి వచ్చి బాబాను బయటకు తీసి "ఎలా ఉన్నావు?" అని అడుగుతారు. బాబా "పరమానందంలో తేలిపోతున్నాను" అంటారు. ఇచ్చట బాబా చేసిన శరణాగతి ఎంతో ప్రస్ఫుటంగా కనబడుతుంది. "పూర్ణ విశ్వాసం ఉండడం వల్లనే బాబాకు ఏ అనుమానము, ఆలోచన, భయము, సంకోచము లేక ఆనందం అనుభవం అయింది" అని శ్రీ మాష్టారి భోధామృతంలో శ్రీ సార్ చెబుతారు. "**అట్టి విశ్వాసమే శరణాగతికి మొదటి మెట్టు అని, ఆ విశ్వాసానికి ఆధారం 1) పుణ్యము 2) నియమ పాలన**" అని శ్రీ సార్ లెటర్లో వ్రాస్తారు.


"చేతులు జోడించడం" అంటే శ్రీ మాస్టారు "మన లోపల బయట, అంతట సాయి వ్యాపించి ఉన్నారు అన్న ఎరుక నిలుపుకోవడమే నిజమైన నమస్కారము" అని ధ్యానయోగ సర్వస్వంలో చెబుతారు. ఆ ఎరుకతో ప్రవర్తించడమే శరణాగతి అని శ్రీ సాయినాధుని ఆచరణను మాస్టర్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ప్రవచనాల్లో చెబుతారు. నానావల్లి బాబాను లేచి నుంచోమని అన్నప్పుడు కానీ, జవహర్ ఆలి వచ్చి సాయి నా శిష్యుడు అని చెప్పినప్పుడు కానీ, కోపర్గాం తీసుకు వెళ్లినప్పుడు కానీ, “వారి రూపంలో గురువే ఉన్నారు” అన్న ఎరుకతో వ్యవహరించడం, ఈ “చేతులు జోడించుట” లేదా బాబా “శరణాగతికి” పరాకాష్ట.


చేతులు జోడించి గురుపాదములపై శిరస్సును వంచుటలో గురుపాదములను వర్ణిస్తూ “పాదోస్య విశ్వా భూతాని - త్రిపాదస్య అమృతం దివి” అని, “గురుమధ్యేస్థితం విశ్వం - విశ్వమధ్యే స్థితో గురు:” అని చెబుతారు. గురుపాదాలపై శిరస్సును వంచుట అంటే **“విశ్వమంతా గురు రూపంగా దర్శించడం”** అని. ఆ గుర్తు, ఎరుకతో నడుచుకొనుటకు సహకారిగా శ్రీ సాయినాధుడు అన్ని దేవతలు, అందరి మహాత్ములు, అందరి రూపాలలో మరియు అన్ని జడ రూపాలలో, అంతటా తానే ఉన్నానని అనుభవంతో పాటు, “సాయి అంటే ఐదున్నర అడుగుల శరీరం అనుకునేవారు తనను అసలు చూడనట్లే”, అనీ “నీవు-చూసేదంతా కలిపి నేను” అని వాచా కూడా చెబుతారు. విశ్వమంతా గురు రూపంగా భావించి, గుర్తించి, దర్శించి ఆ రీతి నడుచుకోవడమే శరణాగతి అని బాబా ఆచరణ, మహాత్ములందరి ఆచరణ తెలుపుతుంది. పంచభూతాలను శాసించగల శ్రీ స్వామివారు ద్రోవను నడిచేటప్పుడు ఎవరైనా ఎదురు వచ్చినప్పుడు తాను


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

పక్కకి వదిగి ఎదుటి వారికి దారి ఇచ్చేంత నిరహంకారం భావం, విశ్వమే తనరూపమైన అనుభవం, ఆచరణ కనబడుతుంది. ఇట్టి సన్నివేశాలు "అందరినీ సమానంగా చూసుకుంటే దేవుడు కనబడుతాడు" అన్న వారి మాటకు ప్రత్యక్ష ఆచరణగా, వారు గురు రూపం విశ్వమంతా దర్శించుటకు గుర్తుగా మనకు మార్గదర్శకంగా ఉంటాయి.

శ్రీ సార్ "అహంకారం అంటే ఏమిటి?" అని ప్రశ్నించి "Disobeying the will of God" అంటారు. "భగవంతుని, మహాత్ముల వాక్యాలను ఆచరించి అనుసరించకపోతే, చేతులు జోడించి గురుపాదములపై శిరస్సును వంచడం ఎలా అవుతుంది?" అని ఈ ప్రశ్న సూచిస్తుంది. "గురు పాదములపై శిరస్సును వంచుట" అంటే అహంకారమును, అహంకార పరోక్ష రూపమైన ఇష్ట, అయిష్టాలను, దానికి కారణమైన ఆశను వదలి (గురు పరం చేసి) మహాత్ముల వాక్యాలు, గురు వాక్యములు హృదయగతం చేసుకొనే ప్రయత్నం, విశ్వరూపమైన గురు సేవ పరమావధిగా అనుక్షణం జీవించడం అని స్వామి, శ్రీ సార్, మాస్టార్ల ఆచరణ తెలుపుతుంది.


వెంకయ్య స్వామి "పై వాళ్లు ఒప్పుకోవడం లేదు" అని, శ్రీ మాస్టారు "అందరికి అన్నీ చేసేది ఆయన" అని, శ్రీ సార్ "ఆయన ఇష్టం కదా !" అని వివిధ సందర్భాలలో, ఏ విషయంలో అయినా గురువుకు వదలడం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఉదాహరణలు. "ప్రతి చిన్న విషయానికీ గురువుపై ఆధారపడడమే అసలైన సాధన" అన్న సాయి సూక్తికి వివరణ. శ్రీ మాస్టర్, సార్ ల జీవనంలో ప్రతి అంశంలో ఇది ప్రతిబింబిస్తుంది.


శ్రీ మాస్టారు షిరిడీలో బాబా సన్నిధిలో అనుభవం పొందిన నుండి 16 సంవత్సరాలు సాయి పిచ్చి పట్టిన వానిలా వారి చరిత్ర సేకరణ, బాబాతో అనుభవాలు ఉన్న వారి వద్దకు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి సేకరించి, సాయిమయంగా జీవిస్తూ, ఇష్ట ఇష్టాలను సాయిపరం చేసి సాయి సేవలో జీవించడం చూడవచ్చు. శరణాగతి చేసినంతనే అన్ని పూలబాటన ఉంటాయని కాదు అని "మాష్టారి బోధామృతం" లో శ్రీ సార్ చెబుతూ మాస్టారు జీవనంలో ఎన్నో భౌతిక కష్టములు ఉన్న సన్నివేశాలు చెబుతారు. ఐఏఎస్ అయి ఉండి కూడా సాయిసేవ ఎంచుకొని (లేదా సాయి వారిని ఎంచుకున్న) కారణాన ఇంటికప్పు నుండి సున్నం రాలిపడే ఇంట్లో, మరో పూటకు అన్నం సాయినాధుడు అప్పటికి- అప్పుడే తీసుకువచ్చి ఇస్తేనే కానీ గడవని స్థితిలో, ఎందరో వారి వల్ల మేలు పొందిన వారు ఋణానుబంధం అనుసరించి వ్యతిరేకమైనా అవేవీ తలపకు రాక, ఒక అభిప్రాయము, ఇష్టము, ఆలోచన లేక సాయి యే (మంచికే) చేస్తున్నారు అని అంతరంలో ఉంటూ, "నిరంతర ధ్యానమనే అగ్నిలో ఈ జీవితం సమిధగా ఉపయోగపడుగాక" అన్న ఉదయ ప్రార్థనలో చెప్పినట్లు, అన్ని జీవన


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

రూపాలలో ఉన్న సాయి సేవ ఆచరణగా జీవించారు. భౌతికంగా ఎన్నో కష్ట సన్నివేశాలతో నిండి ఉన్నావారి మనస్సు మాత్రం శ్రీ సాయినాధునితో నిండి ఉండడం వల్ల, "మిఠాయి పొట్లం విలువ కాగితంలో లేదు, మిఠాయిలో ఉంది" అని శ్రీ మాస్టర్ చెప్పినట్లు వారి జీవితం అమృత తుల్యం చేసుకొని, మనందరికీ సాయినాధుని వాక్కులు చరిత్ర, సాంగత్య రూపంలో అమృతాన్ని వెదజల్లారు.


శ్రీ సుబ్బరామయ్య సార్ భరద్వాజ మాస్టారి జ్ఞానము, సన్నిధికి విశేషాకర్షణకు గురైనా, శ్రీ వెంకయ్య స్వామి వద్ద అనుభవం కలిగే వరకు స్వామిని ఎదురుగుండా ఉన్నా పట్టించుకోని శ్రీ సార్, అనుభవం తర్వాత శ్రీ స్వామికి కూడా అదే రీతి నిజమైన నమస్కారము చేయటం, "చేతులు జోడించి గురు పాదములపై శిరస్సును వంచడమే" జరిగింది. శ్రీ మాస్టారు "పరీక్ష చేసే వాళ్ళు ఎందరో దొరుకుతారు. ఆయన అనుభవం ఇచ్చిన తర్వాత వారికి తల తాకట్టు పెట్టే వాళ్ళు ఉండరు" అన్నట్లు, స్వామి ఇచ్చిన అనుభవం అనంతరం ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామి దర్శనం, సేవ చేస్తుండడం, శ్రీ మాస్టారు చెప్పిన రీతి సద్గురు సేవ, శరణాగతి - సద్గురు సమాశ్రయం చేస్తే వారు ఇచ్చే అనుభవాలు ఎంత అద్భుతంగా ఉంటాయో ప్రస్ఫుటం చేసే రీతి జీవించి, మనకు మార్గదర్శకం గా నిలిచారు. శ్రీ స్వామి వంటి మహాత్ములు సమాధి అనంతరం నిత్యసత్యులేనని, మన ప్రయత్నం -


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

శ్రద్ధ లోపమే కానీ, వారు మనను అనుక్షణం కనిపెట్టుకొని, మనకు ఎంతో చిన్న విషయాల నుండి తోడుండి నడిపిస్తారని, ప్రతి చిన్న ఆలోచన వారి దృష్టి నుంచి తప్పించుకోలేవని, మనకు ఎంతో చిన్న విషయాలలో కుడా మార్గదర్శకత్వం చేస్తూ నడిపిస్తారని, మనవారి సంపూర్ణ రక్షణ భారం కూడా వహిస్తారని, "గురుస్తుతి" లోని వారి జీవిత అనుభవాలు తెలుపుతాయి. శ్రీ సాయినాథుడు "ఉప్పు, పులుపు, కారం లేకుండా తినమన్న ఆదేశం", శ్రీ స్వామి "గొలగమూడి కోనేరు దాటద్దు" అన్న ఆదేశం, "నీ అన్నం నీవు తిను", "చమురు లేకుండా కాల్చు" అన్న విశేషమైన ఆదేశాలను ఇచ్చి, విశేషమైన మార్గాన్ని బోధించి సార్ చేత ఆచరింపజేసి పరిపూర్ణుడిని చేశారు. ఈ ఆచరణలో ఎన్నో కష్టనష్టాలను లెక్కచేయక జీవించడం, సద్గురు శరణాగతిలో అనుభవం- ఆనందం పొందడానికి మనకు ఉండాల్సిన త్యాగాన్ని తెలుపుతుంది.


ఈ మహాత్ములిద్దరూ నిరంతర నిష్కామ కర్మ, గురు ధ్యానము, విశ్వ రూపమైన గురు సేవతో జీవించి మనకు మార్గదర్శకమైనారు. "సద్గురువుకు సంపూర్ణ శరణాగతి చేయి" అని శ్రీ సార్ కొందరికి లెటర్లో వ్రాసినట్లు, అట్టి విశేష ప్రయత్నం మానసిక-వాక్కు-శారీరక ఆచరణలతో సద్గురు సేవ చేయ ఉద్యుక్తులము అయితే "సద్గురువే శరణాగతి చేయించుకుంటారు" అన్న మాష్టారి వాక్యం మనకు ఫలిస్తుంది. "శ్రీ సాయినాధుడు తీసుకెళ్లే బస్సులో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

నిష్ట-సబూరి చెల్లించి నిశ్చింతగా కూర్చోవడమే” అని చెప్పినది ఆచరణలో స్థిరము అయ్యేలా బయటకు దూకే ప్రయత్నం - వ్యర్థ ఆలోచనలు, ఒకళ్ళను ఒకళ్లు తోసుకోవటము - మనుషులలోకి పోవటము మొ|| వదిలించమని వారిని, వారిని మెప్పించే శక్తిని, జీవిత ఆచరణను మన అందరికి ఇవ్వమని హృదయపూర్వక ప్రార్ధన.

## శ్రీ సుబ్బరామయ్య సార్ సత్సంగం నుండి: 31-12-2003 న ఉదయ ఆరతి తరువాత

**జోడించి చేతులు పాదములపై శిరస్సు వంచితిని |**
**వెంకయ్యస్వామి నా మొర వినమని వేడుకొంటిని ||**

అంటే తల తాకట్టు పెట్టమన్నమాట అది మాస్టారు చెప్పినది. మామూలుగా తాకట్టు పెడితే (mortage) పెడితే కొంత వెనక్కు వస్తుంది. ఇక్కడ వెనక్కు రాకూడదు / రాదు. అంటే ఒక్కసారి తల తాకట్టు పెడితే గురువు గూర్చి అపవాదులు కల్పించడం కాని, దూరం కావటం కాని జరగకూడదు

Ex: వివేకానందుడు రామకృష్ణ పరమహంసని పరీక్ష చేయటం

ఎంటే స్వామికి మొరపెట్టుకుంటూ ఉండాలి. ఆచరించ లేక పోయినా అలా చేయలేనందుకు స్వామికి ఎప్పుడు చెప్పుతూ ఉండాలి. .


**భక్తి భావము ఉండి లేకయో నీదరి చేరితిని**
**దయతో మమ్ము సద్గురు నాధా చూడమంటిని ||**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

పెంట ఎక్కడో బయట వేస్తాం కదా ! ఇంట్లో పెట్టుకుంటే వాసన కదా ! ఎలాగో (కొద్ది పుణ్యం - మంచి ఉండి) నీదరి చేరితిమి. అందువలన దయతో నీవు చెప్పినట్లు ఆచరించేటట్లు చేయి స్వామి ! దయ చూపు స్వామి ! అని.

స్వామి అన్ని చోట్ల ఉన్నాడు. మన హృదయంలో కుడా ఉన్నాడు. ఆయనకు ఎప్పుడూ మోర పెట్టు కోవటం. ఆ విషయం దృష్టిలో పెట్టుకోవటం (ఒళ్ళు దగ్గర పెట్టుకోవటం).

## భక్తుల అనుభవాలు

ఓం నారాయణ - ఆది నారాయణ


భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ధ్యాన మందిరం , సూళ్లూరుపేట నందు ప్రతి గురువారం వెంకయ్య స్వామి వారి జీవిత చరిత్ర, దివ్య బోధలు సత్సంగం జరుగుతుంటుంది. అందులో భాగంగా గత వారం 21.12.2023 నాడు సత్సంగం సమయంలో శ్రీ స్వామి వారు నిత్యసత్యులు, స్వామి వారికి ఇష్టమైన నియమ పాలన చేస్తూ ఉంటే కచ్చితంగా వారు మనలను తప్పు చేయనివ్వకుండా నడిపిస్తారు అని ఉదాహరణగా దమ్మపేట నాగేశ్వరరావు గారి లీల గురించి వివరించుకుంటున్నాము. ఆ సందర్భంలో అలపాటి అశోక్ కుమార్ గారు, తన అనుభవాన్ని ఇలా చెబుతున్నారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అశోక్ కుమార్ గారు చాలా సంవత్సరాలుగా ప్రతి నెలా గొలగమూడి కి వచ్చి స్వామివారి మందిరం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామివారిని దర్శించుకుని వెళ్లడం నియమంగా పెట్టుకున్నారు. కొన్ని సంవత్సరముల క్రితం కుటుంబ విహారయాత్ర వలన ఒక నెల వెళ్లలేక పోయారు. కానీ వారు ఆ విషయాన్ని మరిచిపోయారు. శ్రీ స్వామి వారు ఒక ముసలాయన రూపంలో ప్రతిరోజు స్వప్నంలో దర్శనం ఇచ్చి నాకు అప్పు తీర్చాలి, బాకీ ఉన్నావు అని వరుసగా మూడు రోజులు అడుగుతున్నారట.


నేను ఎవరికి ఎటువంటి బాకీ లేను ఎవరు ఈ ముసలాయన స్వప్నములో రోజు బాకీ తీర్చమంటున్నారు అని సందేహాన్ని గొలగమూడి కి వెళ్ళినప్పుడు శ్రీ సుబ్బరామయ్య మాస్టర్ గారికి విన్నవించుకున్నారు. అశోక్ గారు వారి నియమం గురించి శ్రీ సర్ కి ఏమీ చెప్పకుండానే శ్రీ సార్ నువ్వు వెంకయ్య స్వామికి ఏదో మొక్కుబడి పెట్టుకుని తీర్చకుండా బాకీ పడ్డావు అందుకే స్వామి ముసలాయన రూపంలో నిన్ను బాకీ తీర్చమని అడుగుతున్నారు అని చెప్పారట. తర్వాత అశోక్ గారు తన తప్పును గుర్తించి స్వామి వారిని క్షమించమని వేడుకున్నారు, అంతటితో వారికి ఆ స్వప్నం రావడం ఆగిపోయింది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

గత అనుభవాన్ని పురస్కరించుకొని అశోక్ గారు అమెరికాకు వెళ్లి కొన్ని నెలలు స్వామివారిని దర్శించుకోలేకపోవడం వలన మరల తిరిగి వచ్చిన తర్వాత అన్ని నెలల బాకీని ప్రదక్షిణ రూపంలో తీర్చారు. మన ప్రయత్నం గా నియమపాలను శ్రద్ధగా చేస్తుంటే మన తప్పులను సరిదిద్ది ధర్మమార్గంలో ఇప్పటికీ, ఎప్పటికీ నడిపిస్తారు శ్రీ స్వామి వారు అందుకే వారు నిత్యసత్యులు.

ఓం నారాయణ - ఆది నారాయణ

**జగదీష్ చెన్నై తన యొక్క అనుభవాన్ని ఇట్లా తెలుపుతున్నారు.**


తనకు కొంతకాలంగా అనారోగ్యంగా ఉండి స్వామివారిని దర్శిస్తే కొంత ఉపశమనం కలుగుతుందని భావించి 7 డిసెంబర్ 2023 న గొలగమూడి వచ్చారు. అప్పటికే వారు సాయి మాస్టర్ నిలయం నుంచి గుడికి నడవలేని స్థితిలో ఉన్నారు. కానీ సార్ ని దర్శించుకుని గుడికి నడిచి వెళ్లి ప్రసాదం కూడా స్వీకరించారు. అంత శక్తి ఎట్లా వచ్చిందో అది సార్ యొక్క అనుగ్రహం. ఇట్లా నాలుగు సార్లు స్వామివారి దర్శనానికి నడిచి వెళ్లి భోజనాలు లైన్లో నిలబడి ప్రసాదం స్వీకరించి వచ్చారు. ఆ సాయంత్రం ఇంక నడవలేనంతగా కాళ్లు బాధిస్తుంటే సార్ మీరు నాపై దయ చూపకపోతే నేను స్వామివారి దర్శనానికి, ప్రసాదం తినడానికి వెళ్ళలేను అని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి


చెప్పుకున్నారు. ఇంతలో గురుబంధువు శివరత్నం గారు వచ్చి వారి ఆరోగ్యం గురించి వాకబు చేసి వారికి ఏమైనా కావాలా అని అడిగాడు. నన్ను గుడి దగ్గర దింపేయండి చాలు అని చెప్పాను. చెప్పుకోగానే సారు ఇలా పలుకుతారని ఊహించలేదు. సార్ కి నమస్కారాలు తెలుపుకొని ఆ రోజు స్వామివారి దర్శనం చేసుకుని వచ్చాను. మరుసటి రోజు ఉదయం దర్శనానికి బయలుదేరుతూ సార్ కి నమస్కరించుకొని సాయి మాస్టర్ నిలయం నుంచి బయటికి వచ్చాను. అక్కడ ఒకాయన టూ వీలర్ తో నిలబడి ఉన్నారు. నేను సార్ మీరు గుడికి వెళ్తున్నారా అని అడిగాను. ఆయన చెప్పండి అన్నారు. మీరు గుడికి వెళ్తే నన్ను కొంచెం డ్రాప్ చేయండి నాకు దారిలో రెండు చోట్ల మీరు ఆపాలి అన్నాను. అట్లాగే అని చెప్పి ఆయన నాకు దారిలో రెండు చిన్న చిన్న అవసరాలకు ఆపి స్వామివారి గుడి దగ్గర నన్ను దింపారు. ఆయన కూడా దర్శనానికి వస్తారు అనుకున్నాను కానీ ఆశ్చర్యంగా నేను షాప్ తెరవాలి అనుకొని ఆయన వెళ్ళిపోయారు. మనం ఒక్కసారి అడిగితే అక్కడ ఉన్నంతకాలం మనకి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయడం సార్కే చెల్లింది ఆ ప్రేమని ఎవరు వర్ణించగలరు?


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**ఒంగోలు నివాసి అల్లు రెడ్డి గారు వారికి కలిగిన అనుభవం ఇలా చెబుతున్నారు**


నేను 30 11 2023 వ తేదీన భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారి దర్శనార్థం గొలగమూడి కి వచ్చాను ఆరోజు గొలగమూడిలో అనంతపురం నివాసి మహేష్ గారు కనిపించి ప్రతిరోజు 6. గంటల 30 నిమిషాలకు సాయి మాస్టర్ నిలయం శ్రీ పెసల సుబ్బరామయ్య సార్ సమాధి మందిరంలో సత్సంగం జరుగుతుంది మీరు 6:30 కి అంతా వచ్చేయండని చెప్పారు నేను శ్రీ సుబ్బరామయ్య సార్ గారిని ఎప్పుడూ చూడలేదు అలాంటిది సత్సంగం అనగానే నేను ఆశ్రమానికి వెళ్లాను అక్కడ వేణుగోపాల్ సార్ గారు అందరితో అవధూత లీల గ్రంథం సామూహిక పారాయణం చేయిస్తున్నారు నేను భక్తిశ్రద్ధలతో వింటూ తదేకంగా శ్రీ సుబ్బరామయ్య సార్ గారి సమాధి వెనకనున్న ఒక పెద్ద ఫోటోను తదేకంగా చూస్తూ ఉండిపోయాను ఆ పటం లో నుండి భరద్వాజ మాస్టారు గారు వెంకయ్య స్వామి గారు శిరిడి సాయిబాబా గారు అటువైపు ఇటువైపు సుబ్బరామయ్య సార్ పక్కనుండి వెనక నుండి కనిపిస్తున్నారు నాకు అందరిని చూసి ఒళ్ళు గగుర్పాటు చెంది మధ్యలో నేను లేచి మహేష్ గారి దగ్గరికి వెళ్లి ఇట్ల కనిపిస్తున్నారు అని చెవిలో చెప్పాను నీవు చాలా అదృష్టవంతుడవు అని మహేష్ గారు చెప్పారు నాకు చెప్పలేనంత సంతోషం పట్టలేని ఆనందం కలిగింది


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

మరొక విషయం ఏమిటంటే గతంలో దాదాపు రెండు నెలల కిందట శ్రీ సుబ్బరామయ్య సార్ గారు స్వప్న దర్శనమిచ్చారు అదేమిటో గానీ నాకు సార్ గారితో ఎలాంటి పరిచయము లేదు కనీసం చూడనైనా లేదు నాకు స్వప్నదర్శం తర్వాత వారి ఫోటో లో నిజంగానే ఈ ముగ్గురు మహాత్ములు అనగా షిరిడి బాబా వెంకయ్య స్వామి భరద్వాజ మాస్టర్ గారు ఈ ముగ్గురు కనిపించారంటే సుబ్బరామయ్య సార్ గారు సామాన్యులు కాదని వారితో సమానులని నాకు అర్థమైంది.

**గొర్తి రామ శాస్త్రి గారి అనుభవం ఇలా చెబుతున్నారు**

నవంబర్లో గొర్తి శ్రీరామశాస్త్రి గారు గొలగమూడి శ్రీ సుబ్బరామయ్య సార్ గారి సన్నిధిలో మూడు నిద్రలు చేశారు. నాలుగో రోజు అభిషేకం అయిన తర్వాత ఆయనకి సార్ పటంలో ప్రత్యక్షంగా సార్ అక్కడ కూర్చున్నట్లు, సజీవంగా అనుభూతి కలిగింది. అంటే సార్ నిత్యసత్యులై అక్కడ సమాధి మందిరంలో ఉన్నారు అని చెప్పి తెలుస్తోంది.


**బట్టు ఇలా చెప్తున్నారు:** క్రిందటి నెలలలో నేను e-magazine ఎడిటోరియల్ వ్రాయటం నా భార్య చూసింది. సాధారణంగా వీటిలో తను కలుగ చేసుకోదు, పెద్దగా పట్టించుకోదు. కానీ మొన్న (23-Dec-2023) మాత్రం మీకు ప్రతి సారి కొత్త ఎక్స్పీరియన్స్, కొత్త అనుభవాలు ఇవన్నీ ఎలా వస్తాయి ? అని అడిగారు. అది సార్ లీల, గొప్పదనం అని అన్నాను.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ఈ నెల ఎవ్వరూ ఇంతవరకూ కొత్త అనుభవాలు పంప లేదు కదా ! పూర్ణిమకి (26-Dec-2023) ఇంకా రెండు రోజులే ఉంది. ఈ నెలకి పాత అనుభవాలే రాయాలా?... అనుకుంటుంటే ఈ రోజు (25-Dec-2023) ఉదయాన్నే జగదీష్ గారు వారికి ఈ మధ్య జరిగిన అనుభవాన్ని పంచుకోవటం, తర్వాత ఉమామహేశ్వరరావు గారు కూడా అల్లు రెడ్డి గారికి కలిగిన అనుభవం పంచుకోవటం... చాలా అద్భుతంగా, సంతోషంగా అనిపించింది. దీనిని బట్టి సార్ ఎంత omni-present గా, అలర్ట్ గా ఉండి ఎప్పుడూ మనల్ని present moment లో ఉండి నడిపిస్తున్నారు, మనతోనే ఉండి వారే ఇదంతా ఎలా చేయిస్తున్నారనేది ఆశ్చర్యం, ఆనందం, ఇంకా ఎంతో ధైర్యాన్ని కలిగించింది.

## సార్ సత్సంగం (భక్తుల డైరీ)

5-June-2005


- ఇచ్చిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.
- మనం చెయ్యాల్సిన దేమంటే పుణ్యాన్ని సంపాదించుకోవటం. అదే మనలను నడిపిస్తుంది.
- సత్యం అంటే ధర్మాన్ని బాగా నెరవేర్చటం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

- బాగున్నప్పుడు నామస్మరణ, గోధుమలను ఏరటం etc. చెయ్యాలి. దీనితో స్వామి తప్పక కరుణిస్తాడు.
- గురుస్తుతి చాలా ముఖ్యం. (అంతకు ముందు ఒక గురుబంధువు సార్ ని గూర్చి చెప్పమన్నప్పుడు ప్రసాద్ కు సార్ చేసిన మేలు గుర్తుకు రాలేదు. ఇది పాపము)
- పుణ్యమును ఆర్జించటమే కాదు. enlighenment ఉండాలి లేకపోతే చాలా తప్పులు జరుగుతాయి.
- జిహ్వనఊ కంట్రోల్ చెయ్యాలని సార్ బాగా ఎక్కువ emphasize చేశారు.
- సార్ మదర్ తెరీసా ఆశ్రమంలోని సేవను ఎక్కువ emphasize చేశారు.
- వారపత్రికలు చదవకుండా స్వామి పుస్తకాలు చదువుతుంటే మంచి లోపలకి ఇంజెక్ట్ అవుతూ ఉంటుంది.
- శ్రీ రామకృష్ణ పరమహంస చెప్పినట్లు అన్నీ చేయలేకపోయినా ఏదన్నా ఒకటన్నా కనీసం చేస్తుండాలి.
- ఆపదలలో ధైర్యంగా ఉండాలి. శారీరకంగా కష్టపడవచ్చు. కానీ మానసికంగా హాయిగా ఉండాలి.
- అంతా మన మేలునకే!



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి

- స్టూడెంట్ గా ఉన్నప్పుడు వారాలు ఉండయినా చదువు మీద ధ్యాస ఉంచాలి. వేణుగోపాల్ సార్ example.

10-July-2005

- ఆత్మీయులుగా అవ్వాలంటే కఠోరనియమపాలన కావాలి. కఠోర నియమపాలన ఉంటేనే ఆత్మీయులుగా అయ్యేది.
- కఠోరనియమ పాలన : సత్యం, ధర్మం, సంపన్నత్వం, సాధారణత్వం, సద్గురుసేవ సాధించటం.
- మొదట 2 ని||, 5 ని||లు మనస్సులో ఏ ఆలోచన లేకుండా నామస్మరణ చేస్తూ ఉండి gradual గా టైమ్ ని పెంచుతుండాలి. చీముడు చీదినట్లు నామస్మరణ చేయకూడదు.
- అంతయును మన మంచినకే!

## శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు

### 20-4-2001 న శ్రీమతి K.భవాని గారికి : కష్టాలు - శరణాగతి

గొలగమూడి

20-4-2001


పూజ్య గురు బంధువులైన శ్రీమతి K.భవాని గారికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా కలుగవలెనని ప్రార్థిస్తూ పె. సుబ్బరామయ్య వ్రాయడం.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అమ్మా! కుమారుడు తను ఏ గ్రూప్ తీసుకోవాలని అడిగాడు. మానవమాత్రులమైన మన ఆలోచనల కంటే సర్వజ్ఞులైన శ్రీ మాష్టరుగారు, సాయి, శ్రీ స్వామి వంటి మహనీయుల సలహా పొందడం మంచిది గదా? ఈ మహనీయులు పిలిచిన వెంటనే పలికేందుకు రెడీగా చూస్తున్నారు. వారు పిలిచినప్పుడు పలుకుతారనే విశ్వాసముంటే ఇక మనకు కొదువేముంది? మీరు ఈ విషయములో ఆ మహనీయుల సలహా పొందండి. ఈ బిడ్డలను మీరే నడిపించండి ప్రభూ. లోపభూయిష్టమైన మా మనస్సులను సంస్కరించు తండ్రీ అని ప్రార్థించండి.

నాగమణి గారు ఒక వార్త చెప్పారు. మీరు అత్తగారింటికి పోవాలని ఉన్నారని, శుభం. క్షేమంగా వెళ్ళండి. మీరెప్పుడూ ద్రౌపదిని నిరంతరం గుర్తుంచుకోండి. నిండుసభలో చీర పట్టుకొని మాన సంరక్షణ చేసుకునే ప్రయత్నములో ఉండినదట. చివరకు చీరంతా లాగేసినప్పుడు ఓ ప్రభూ - కృష్ణా అంటూ చేతులు పైకెత్తి జోడించింది. అప్పుడే కృష్ణుడు ఆమె చీరను తరుగులేనిది చేశాడట.

**మనం ఆత్మలో ఏ సహాయము మీద ఆధారపడక సాయిపైన ఆధారపడడం కావాలి.** అప్పుడన్నీ మనం కోరినవి వస్తాయా? రావు. అన్నవస్త్రాలకు కరువు ఉండనీయనని అభయం ఇచ్చారు? నిజంగా వారి బిడ్డలైన వారికి మానవుడిచ్చింది నిలువదు దైవమిచ్చింది తరుగదు.


**మన ప్రారబ్ధములో ఏమేమి ఎంతవరకూ అనుభవింప చేయాలో వారికి బాగా తెలుసు. వారు సర్వం తెలిసినవారు, సర్వసమర్థులు - ఏమైనా చేయగలవారు, సర్వవ్యాపకులు అన్న హృదయపూర్వక విశ్వాసమే మనకు**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**కావలసినది.** విశ్వాసముంటే అలా నడుచుకోవడమే జరుగుతుంది. అదే విశ్వాసము.

మీ వారు ఎంత దుడుకుగా ప్రవర్తించినా గానీ మీ ఆత్మలో కూడా ద్వేషభావం రాకూడదు. “పూర్వకర్మ ఈ విధంగా ఖర్చు అవుతోంది అని వారితో ప్రేమగానే వ్యవహరించి ద్వేషాన్ని ప్రేమతో జయించాలి” అన్న మహనీయుల మాట మరువవద్దు.

మీ బిడ్డలకు మీరిచ్చేది ఆధారం కాదు. వారి పూర్వ కర్మలో ఏమేమి ఉందో అది వారి నిజమైన ఆధారము. నా మిత్రులొకరి ఆస్తంతా అప్పుల్లో విభాగాలు పోయే స్థితికి వచ్చారు. అందరికీ అంతే నమ్మా. నాకు టైం లేదు. టైం దొరికినప్పుడు వ్రాస్తాను.


మీ దైవ ప్రార్థనలు పారాయణలు మీవారి దగ్గర సాగవని భయపడవద్దు. ఇంతవరకూ చదివిన వాటిలో మీకు తోచిన వాటిని నెమరు వేసుకుంటే అదీ గొప్ప పారాయణే. **మనసంతా ఆయన తలపులతో నింపుకుంటే అదీ ధ్యానమే. మనసును లౌకిక ఆలోచనలతో నింపడం ప్రయత్నపూర్వకంగా ఆపాలి. మన కష్టాలు మానసికంగా సాయితో చెప్పుకోవాలి, అదే సాధన. కర్పూరం వెలిగించి దీపం పెట్టడం, నైవేద్యాలివ్వడం మాత్రమే సాధన అనుకోవడం పొరపాటు.** దీపారాధన, నైవేద్యం, హారతి ఇచ్చే వీలుంటే సరే, లేకుంటే సర్వం మనస్సులోనే సమర్పించవచ్చు. పని చేస్తూనే పూజ హారతులు చేయవచ్చు. అదే మానసిక పూజ. అదే గొప్ప పూజ. బాహ్య పూజ కంటే అది గొప్పది. ఈ మాట శ్రీ మాష్టారే చెప్పారు. పూజ నాకొద్దని నేను


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఏడిస్తే అప్పుడు చెప్పిన మాట. మీరు వాటికి కూడా వీలు లేదే అని చింత పడవద్దు. మనసులో చేసుకునేందుకు ఎవరడ్డు వస్తారు.

శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా కలుగవలెనని ప్రార్థిస్తూ

పె. సుబ్బరామయ్య

**-------- సద్గురు దేవా శరణం శరణం --------**

**12-11-2003 న Prasad గారికి : వారి చెల్లెలి విషయమై ప్రార్థన, కర్తవ్య పాలనకు**

గొలగమూడి

12-11-2003

Dear Prasad garu !


నీ లెటరు చేరింది. **అన్నింటికీ ఒక్కటే మందు. "స్వామీ మీరు సర్వసమర్థులు. మేము పరమ గుడ్డి వాళ్ళము. కళ్ళున్నా కనలేని అంధులము. మాకు శ్రేయస్కరమని మీరు తలంచితే ఆ పని జరిగేటట్లు చేయండి, లేకుంటే మీ కొనగోటితో దాన్ని జరగకుండా నివారించండి" అని ప్రార్థన చేస్తే హృదయపూర్వకంగా... ఇక మనం ఆలోచించవలసిన అవసరమే లేదు.** ఈ ప్రార్థన నీవు మాత్రమే కాక అమ్ములును కూడా చేయమని వ్రాయి. మీ నాన్న వాళ్ళు ఏమి చేసినా నీవు నిశ్చింతగా ఉండు. **అసలు భారం వారి మీద (సాయి మీద) వదలడంలోనే మన నేర్పరితనం ఉంది. హృదయపూర్వకంగా వదిలినాక ఇక వేరే ఆలోచనే ఉండదు, ఉండకూడదు.** మానవ నైజంగా నోటితో ప్రార్థన చేసినా లోపల భయం ఉంటుంది. ఎవరికి? ఆయన పారాయణ - పూజ సరిగా చేయని వారికి, వారితో వ్యాపారం చేసే వారికి.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

కానీ మనలను తప్పక కాపాడుతాడు. మన కేమీ భయం అక్కరలేదు. ఆమె ఇక్కడ శ్రీ స్వామి వారి అగ్నిహోత్రంలో పై ప్రార్ధన చెప్పి టెంకాయ సమర్పించిందంటే ఆ సత్యసంధుడు. మందర గిరి పర్వతాన్ని గొడుగుగా పట్టి గోప గోపీ జనాన్ని, గోవులను రక్షించిన శ్రీ కృష్ణ పరమాత్మే ఈ శ్రీ వెంకయ్య స్వామి వారు.

**అసలు కర్మ సిద్ధాంతం నీకు బాగా వంట పట్టలేదు.** మన గుడ్డి ప్రయత్నముతోనే అన్నీ చక్క బడతాయా? Marriages are made in heaven - అక్షరాల సత్యము. **వాటిని తప్పించాలంటే శ్రీ స్వామి, శ్రీ సాయి లాంటి మహనీయులకే సాధ్యము. మంచిని చెడుచేయగలరు - చెడును మంచిగా మార్చగల సమర్థులు వారొక్కరే.** డీ రెయిల్ అయిన బోగీ నుండి అందరూ దూకేసి, కొందరు ప్రాణాలు పోగొట్టుకుంటే, మరి కొందరు కాళ్ళు చేతులు విరగగొట్టుకుంటే - ఒక్క భార్య, భర్త మాత్రం శ్రీ స్వామిని స్మరిస్తూ ఆ బోగీలోనే ఉండి ఏమీ గోరంత దెబ్బలేకుండా రక్షించబడ్డారు. వారి విశ్వాసమే వారిని కాపాడింది. కొడైకెనాల్ లో ఒక valley ఉంది. ఆ valley లో విసిరేసిన ఏ వస్తువైనా తిరిగి గట్టుకు చేరుతుంది. అలాంటిదే శ్రీ స్వామి వారి రక్షణ. శ్రీ స్వామి, సాయి వేరు కాదు. ఒక శుద్ధచైతన్యమే మనపై కరుణతో వివిధ రూపాలు ధరించింది. నీవు నిశ్చింతగా ఉండు. ఆమెకు తగిన చోటనే వివాహం చేస్తారు.

శ్రీ స్వామి వారి ఆశీస్సులతో


పెసల సుబ్బరామయ్య


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దుర్గాస్వామి

**25-11-2003 న Sampath కి : నియమపాలన కు - శరణాగతి**

ఓం

గొలగమూడి

25-11-2003

Dear Sampath !

శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా నీకుండాలని ప్రార్థిస్తూ మీ పెసల సుబ్బరామయ్య వ్రాయడం. ఒక్కరోజు నియమం తప్పిందని ఏమీ బాధపడవద్దు. అలా తప్పినట్టు చేసింది - ఆ పరమాత్మే గదా! నేను చేస్తాను అనే భావం మన అహంభావం సూచిస్తుంది. నా చేత నీవే చేయించు ప్రభూ అనే శరణాగతి రావాలని శ్రీ స్వామి వారు ఇలా చేశారు. **ఇదే కాదు ఏదైనా తమరు చేయిస్తేనే చేయగలను. ఓ సర్వ ప్రేరణాధికారివైన ఓ తండ్రీ! నీకు ప్రీతికరమైన పనులు చేసేటట్లు నన్ను ప్రేరేపించు. నాలోని ఈ అహంకారాన్ని సమూలంగా నాశనం చేయమని ప్రార్థించమని ఈ సన్నివేశం ద్వారా నీకు శ్రీ స్వామి వారు బోధిస్తున్నారు. అలా చేసి స్వామి వారి కృప పొందవలసినది.**

శ్రీ స్వామి వారి ఆశీస్సులతో

పెసల సుబ్బరామయ్య

**-------- సద్గురు దేవా శరణం శరణం --------**

## 8.2) 24-11-2003 న సాయి కి: శరణాగతి తర్వాత దిగ జారి అసక్తులవటం ఎందుకు జరుగుతుంది?

గొలగమూడి


24-11-03


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

Dear Sai,

1. **Mental గా enlightenment – శరణాగతి, తర్వాత దిగజారి ఆసక్తులవటం ఎందుకు జరుగుతుంది** ?

**శరణాగతి అనేది ఒక రోజు చేసి తరువాత free గా ఉండటం కాదు. జీవితాంతం శరణాగతిలోనే ఉండాలి**. ఈ నాటి mental enlightenment అది ఈ జన్మలో సాధించినది కాదు. అది పూర్వ జన్మ సాధనా ఫలితం. ఈ జన్మలో శరణాగతి పోగొట్టుకుని మానసికమైన చంచలత్వం వస్తుంది. దాంతో సత్, అసత్ గుర్తించే శక్తి పోయి, సద్గురువును వదిలి, (పైగా) తానే సద్గురువును అడ్డం పెట్టుకుని తానే ప్రజల భాధలు తీరుస్తున్నట్లు నటిస్తుంటారు. దాంతో మరల జిడ్డు అంటుకోసాగుతుంది. దిగజారి పోతాడు. తన డౌన్ ఫాల్ తను గుర్తించ లేడు ఎందుకని? తనను ఆశ్రయించిన వారి పొగడ్తలతో కళ్ళు మూసుకుపోతాయి. చివరకు చిప్ప చేతికి వస్తుంది. ఎంత enlightenment వచ్చినా తన గురువును వదలటం లోనే తన డౌన్ ఫాల్ మొదలైందని గుర్తించలేడు.

2. **ఇంద్రియ చాపల్యాలకు లొంగక ఆచరించేదేలా? లొంగితే ఏమి**?


భగవద్గీతలో చెబుతాడు – ఇంద్రియ లోలత్వం ద్వారా మానవుని ప్రజ్ఞ హరించి పోతుంది – గాలి వలన పడవ వేగం నశించినట్లు అంటారు. **(ప్రజ్ఞ అంటే మానసిక, శారీరిక సామర్ధ్యాలు అని అర్ధం.) అవి పోయాక ఇక మనం ఎందుకూ పనికిరాము.** మనలో భల్లూకపు పట్టుదల


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

వుండాలి. **ఈ పట్టుదల సడలకుండా వుండాలంటే నిత్యం సద్గురువు మనకు చేసిన సహాయాలు, ఇచ్చిన అనుభవాలు తలచుకుని పులకించి పోవాలి. పూజలో గగుర్పాటు రావాలి. నిత్యం గగుర్పాటు వచ్చే విధంగా మన అనుభవాలు మననం చేస్తుండటమే గొప్ప పూజ. ఆ కాలమే సద్గురువుకు అర్పించిన ఉత్తమోత్తమ పుష్పం. అప్పుడు ఇంద్రియ చాపల్యాలకు ఎందుకు లొంగకూడదో, భల్లూకపు పట్టుదల ఎందుకు అవసరమో తెలిసి వచ్చి ముందుకే వెళతాం కానీ వెనుకంజ ఉండదు. మనకిచ్చిన ఒక్క అనుభవాన్ని కూడా స్మరించని పూజ పూజే కాదు. అది యాంత్రికము లాంఛన ప్రాయమైనది**. అనుభవాలు రాని వాళ్ళ సంగతి అలా ఉంచాలి. వాళ్ళు ఇతరుల కిచ్చిన అనుభవాలు స్మరిస్తారు. స్మరించాలి. **లేకుంటే అంతా wasteful thing.**

**3. మొదట రావలిసిన పరిణితి విశ్వాసమేనా ? దానికి మార్గమేది ?**

**మొదట రావలిసిన పరిణితి విశ్వాసమే : దానికి మార్గమేది ? i)పుణ్యం ii)నియమపాలన. విశ్వాసం కలిగాక అది బాగా పెరిగి మహావృక్ష మవ్వాలంటే— మనకు సద్గురువు చేసిన మహోపకారాలను లోతుగా మననం చేస్తూ గగుర్పాటు చెందుతుండటమే. అలా చేస్తే మన విశ్వాసం సడలదు. అంతేకాక చక్కగా పెరుగుతుంది.**

**4. ఆహార నియమం ఎప్పుడూ అవసరమేనా?**


ఆహార నియమం ఎప్పుడూ అవసరమే. కారుకు పెట్రోలు బదులు క్రూడాయిలు కిరోసిన్ పోసి నడిపితే ఏమౌతుంది? కారు నడుస్తుంది. కానీ ఇంజన్ చాలా త్వరగా చెడి పోతుంది. Irreparable అవుతుంది. **దైవం వచ్చి ఆహార నియమం చెప్పనక్కరలేదు. మన శరీరం ఏది తింటే సరిగా పని చేస్తుందో మనమే తెలుసుకోగలం. ఇంద్రియ చాపల్యాలకు లొంగకుండా భల్లూకపు పట్టుదలతో సాగటమే.** బోంబే రైల్వే స్టేషన్ లో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

కిరోసిన్ స్టవ్ పెట్టి 2 kg బియ్యం అన్నం వండాను. అంతా సద్గురువుచే చేయబడింది.

**మొదట మనలో పట్టుదల ఉండాలి. భల్లూకపు పట్టుదల.**

ఆశీస్సులతో పె. సు.

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

## సార్ సత్సంగం

https://www.youtube.com/watch?v=hXBjPSgQV08'

3 నిమిషాల నుండి 6 నిమిషాల వరకు


కొన్ని హృదయానికి అట్లానే హత్తుకుంటాయి చదివేటప్పుడే హత్తుకుంటాయి. ఇంక ఎన్నిమార్లైనా చదువు పేజీ నెంబర్లు చెప్పలేకపోవచ్చు గాని ఇది ఫలానా మహనీయులు చెప్పింది అని. అట్లా ఆయన చెప్పింది మనం నోట్ చేసుకుంటే ముందు తరవాత ఆచరణ దాని దుంప తెగింది. ఇది చేయాలంట అని ముందర నువ్వు గుర్తిస్తే చెయ్యటం తర్వాత అంశం అంట. ఏమి చేయాలో తెలుసుకోవాలి ముందు. ఏమి తెలియాలో తెలుసుకోకుంటే ఎంత గురు సేవ చేసినా ఉత్తరం పోతూ పడమర పోతున్నాం అని అబద్ధం చెబుతాం. వెంకయ్య స్వామికి అబద్ధం చెప్తుంటే!! ఏంటి స్వామి అట్లా చూస్తున్నావు. మేమంతా అబద్ధం చెప్పిన వాళ్ళమే! నేను ఒక తూరి చెప్పినాను వెంకయ్య స్వామికి అబద్ధం. ఏది చెప్పు? వెంకయ్యస్వామి ఇప్పుడే పోవాలి నువ్వు ఇంటికి అంటే, బుద్ధితో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

పోకూడదు? ముందు పడుకుంటే ఆయన ఏదైనా అడగతాడని వెనక్కి పోయి పడుకున్నా! ఇప్పుడున్నంత తెలివి అప్పుడు ఉండి ఉంటే ఈ రోగం లేకుండా పోను! నెలకి 150 రూపాయలు 170 రూపాయలు లేకుండా పోనూ నా కాసానివారిణికి!

వేణు గోపాల్ గారు : కాసానివారిణి రోజూ వేసుకోవాల సార్ ?

సుబ్బరామయ్య సార్ : రోజూ ప్రతిరోజూ ఒక మూత తాగి పడుకోకబోతే వేకువజామునైనా లేపద్ది మళ్ళా!

వేణు గోపాల్ గారు : మధ్యలో ఆపేసి ట్రై చెయ్యలేదా సార్?

సుబ్బరామయ్య సార్ : ట్రై చేసిన రోజే వేకువ జామున లేపుతుళ్ళా మళ్ళీ! మరిచి పోయి కూడా పడుకుంటాను ఒక్కొక్క రోజు ! నేను కావాలని తాగకుండా ఉండను. మరిచిపోయి పడుకుంటా, వేకువ జామున లేపద్ది! అయ్యో రామ మర్చిపోయానే అని మళ్ళా అప్పుడు ఒక మూత తాగాలి.

వేణు గోపాల్ గారు : దాని వల్ల అంత ఎఫెక్ట్ ఉంటుందా సార్?


సుబ్బరామయ్య సార్ : ఆ! మనం ఆ రోజు చేసుల్లా పాపము! ఆయన వెనక్కి పోయి పడుకుల్లా! ఆయన పాపమూ కడుగుతున్నాడు. కడిగితే కడుగు స్వామి మంచిదేలే ! ఏమీ నాకేమీ ఇబ్బందులు లేవు. డబ్బులిస్తున్నావు. మందు నేను తెచ్చుకుంటున్నాను. ఒక మూత తాగేస్తాను. దాని వాళ్ళ ఏమీ ఇబ్బందులు ఏమీ రావటల్లా! ఎప్పుడైనా చెయ్యరాని పనులు చేస్తే, ఒక అరటిపండుకి రెండు అరటి పండ్లు తినటం, ఒక ముద్దకు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

రెండు ముద్దలు లేపటం, ఇలాంటివి చేస్తే రెండుమూతలు తాగాల్సి వస్తుంది. రెండుమూతలు తాగితే అప్పుడే కండ్లు డిమ్ అయిపోతాయి. పుస్తకం ఇక చదవలేను. ఈ రోజు కూడా కళ్లద్దాలు ఏమో జేబులో ఉన్నాయి కానీ కళ్లద్దాలు లేకుండానే చదివేశా! అది ఒక తీరి! నాలుగు రోజులు వరుస పెట్టి రెండుమూతలు తాగాను అనుకో మళ్లా కళ్లద్దాలు వెతుక్కోవాలి! ప్రసాదు ఇంటికి పోయి కళ్లద్దాలు తెస్తావా? కనుక ఆయన చెప్పింది చేయకపోవడం ఒకటి. ముందు చెప్పింది అసలు ఆయన ఏం చేయమన్నాడు ఆయన! ఏం చెయ్యమన్నాడో చెప్తే కదా! అసలు నేను చెప్పింది అంతా మీరు చేసేది ఎప్పుడో! కొండకోనకు అడవి బాటలో నేను చెప్పినా మీరు వినరు వినేది ఎప్పుడో అని క్వశ్చన్ మార్కు పెడతాడు ఆయన!

## మహాత్ముల వాక్యాలు

**"పవిత్రత, నిర్హేతుకమైన అంతులేని ప్రేమ, శాంతి, నిశ్చింత"** యివి బాబా అంటే. నమస్కారం చేసుకునేప్పుడు యీ భావాన్ని స్థిరంగా కొన్ని క్షణాలు నిలుపుతూ, ఈ లక్షణాలు శ్వాసతో, శ్వాస నడిపించే వాడినుంచీ మనకు వస్తున్నట్లు భావన చేస్తూ నిండుగా, నెమ్మదిగా శ్వాస తీసుకుని (4, 5 సార్లు బాబా అనుకున్నంత సేపు) అంతసేపే నిలిపి, ఆ లక్షణాలు నిలుస్తున్నట్లు భావన చేసి, అంతసేపే శ్వాస ఆ భావంతో విడవాలి. ఇలా మూడుసార్లు చేస్తే స్థిరత్వం వస్తుంది.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి



**సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ పాదుకలు**